అవినీతికి కేరాఫ్ బీఆర్ఎస్ ప్రభుత్వం

- జీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ


మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: జిల్లాలో జరిగిన అభివృద్ధి పనుల్లో కమీషన్ల లెక్కల కోసమే మంత్రి కేటీఆర్ పర్యటన సాగిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ విమర్శించారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రజలను తప్పుడు వాగ్దానాలతో మోసం చేసేందుకు వచ్చారన్నారు. 60 డివిజన్లకుగాను రూ.60కోట్లు ఇస్తున్నట్లుగా ప్రకటించడం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనన్నారు. ఖిల్లా రఘునాథ చెరువు అభివృద్ధి పనులు బీఆర్ఎస్ నాయకుల అవినీతికి నిదర్శనమని పేర్కొన్నారు. నాయకులు మాదాసు స్వామి యాదవ్, నారాయణ యాదవ్, శంకర్, కిషన్, బాలరాజు, లింబాద్రి, రాంచందర్, వరలక్ష్మి, రాహుల్, లక్ష్మణ్, శీను, రషీద్, విజయ, శ్రీకాంత్, నర్సింగ్, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘ నేతలపై దాడులు సరికాదు

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి
- నగరంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్‌అర్బన్: విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసులు దాడి చేయడం సరికాదని, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి అన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులపై దాడి చేసిన డీసీపీ వెంకటేశ్వర్లు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ సెక్రటేరియట్ ముట్టడి తలపెట్టి.. ముందుకు సాగుతున్న సందర్భంలో విద్యార్థి నాయకులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్, రఘురాం, రాష్ట్ర నాయకులపై దాడికి పాల్పడిన డీసీపీ వెంకటేశ్వరరావును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నగరంలో రైల్వే స్టేషన్ ఎదుట సంఘ సభ్యులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు కుశాల్, దినేష్, నవీన్ కృష్ణ, బిట్టు పాల్గొన్నారు.

ప్రజాగాయకుడు గద్దర్‌కు ఘన నివాళి


నివాళులు అర్పిస్తున్న ఏఐఎఫ్‌డీఎస్ నాయకులు


మాలమహానాడు ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌అర్బన్: ప్రజా గాయకుడు గద్దర్‌కు అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో గురువారం సమాఖ్య ఆధ్వర్యంలో గద్దర్ సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్రజాకవి గద్దర్‌కు జిల్లాతో ప్రత్యేక బంధం ఉండేదని అన్నారు. గద్దర్ స్ఫూర్తితో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగుతూ ప్రజా ఉద్యమాలకు ప్రజలు ఉద్యమించాలని పిలునిచ్చారు. నాయకులు జిల్లా నాయకులు గోపాల్, సాయి, గణేష్, నితిన్, అవినాష్, సిద్దిరామ్, శివ సాత్విక్ పాల్గొన్నారు.

సిరికొండ: దలంలోని తూంపల్లి గ్రామంలో హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురురువారం గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించారు. గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఆయన పోరాటాలను కొనియాడారు. సర్పంచ్ బాలమణిమల్లేష్, ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

నిజామాబాద్ నాగారం : నిజామాబాద్ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రజాకవి గద్దర్ కు గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్ బీ అతిథి గృహంలో నివాళులు అర్పించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజ్, జిల్లా అధ్యక్షులు ఎల్లన్న మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న కళాభారతికి గద్దర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఇందులో కార్యదర్శి వినయ్, ఉపాధ్యక్షులు కిష్టయ్య, ధనరాజ్ నాయకులు పాల్గొన్నారు.

దళితులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం


ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం దళితులపై నిర్లక్ష్యం వహిస్తుందని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ పేర్కొన్నారు. ఈమేరకు నగరంలో గురువారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని మలక్‌పేట్‌లో దళితుడైన విజయ్ సోలంకి భార్యను ఎంఐఎం కార్యకర్తలు వేధిస్తున్నారని పలుమార్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. దీంతో మనోవేదనకు గురై పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని మృతిచెందాడని పేర్కొన్నారు. దళితుల విషయంలో ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారనడానికి ఈ ఘటన నిదర్శనమన్నారు. నాయకులు దినేష్ కులాచారి, రాజేశ్వర్, సందీప్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

సొసైటీ చైర్మన్ చాంబర్ ప్రారంభం



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ (డి) ప్రాథమిక సహకార సంఘం (సొసైటీ) ఆవరణలో కొత్తగా నిర్మించిన చైర్మన్ ఛాంబర్‌ను గురువారం మాజీ ఎమ్మెల్సీ వీ.గంగాధర్ గౌడ్ ప్రారంభించారు. సర్పంచ్ తిరుపతి, సొసైటీ డైరక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ

ధర్పల్లి: మండల కేంద్రానికి చెందిన లాబిశెట్టి మహేష్ కుమార్ 'మార్పు కోసం' అనే పుస్తకం రూపొందించారు. తిరుపతిలోని మహంతి ఆడిటోరియంలో గురువారం వ్యక్తిగత వికాసా నిపుణులు గంప నాగేశ్వర్, జేడీ లక్ష్మీనారాయణ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు మహేష్ కుమార్ తెలిపారు. మహేష్ కుమార్ ధర్పల్లి కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



జక్రాన్‌పల్లి/మోపాల్(నిజామాబాద్‌రూరల్): రేషన్ డీలర్లకు కమీషన్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ వారు గురువారం జక్రాన్‌పల్లి, మోపాల్ మండలాల్లో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. రేషన్ డీలర్లు శ్రీనివాస్, గంగారాం, లక్ష్మణ్, మధు, సాగర్, దేవేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత

జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ గ్రామానికి చెందిన బద్దం రమ్య ఈ నెల 3న బస్‌లో ప్రయాణిస్తూ మొబైల్ ఫోన్ పోగొట్టుకుంది. అనంతరం జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై తిరుపతి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను రికవరీ చేసి గురువారం రమ్యకు అందజేశారు. ఏఎస్సై వెంకట్ కుమార్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లికి చెందిన చంద్రకళ అనే వృద్ధురాలికి శ్రీలక్ష్మీ చేయూత సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. అధ్యక్షులు వంగల రమణాచారి, కోశాధికారి చిలుముల భూషన్‌చారి, లక్ష్మన్, శ్యామ్‌కుమార్, పూర్ణచందర్‌లున్నారు.

అశోక్‌రావత్ అరెస్టు అక్రమం



నిజామాబాద్ సిటీ: ఈపీఎఫ్ పెన్షన్ పెంపుదలపై కేంద్ర కార్మికశాఖ మంత్రిని కలిసేందుకు వెళ్లిన ఆల్ ఇండియా నేషనల్ ఎజిటేషన్ కమిటి చైర్మన్ అశోక్ రావత్‌ను అరెస్టు చేయడం సరికాదని, ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పెన్షనర్లు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం వారు పీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అశోక్‌రావత్ అరెస్టును ఖండిస్తూ పీఎఫ్ సహాయ కమిషనర్ మధుసూదన్‌చారికి మెమోరాండం సమర్పించారు.

క్లుప్తంగా

సిరికొండ జీపీలో అవకతవకలపై ఫిర్యాదు



సిరికొండ: సిరికొండ గ్రామ పంచాయతీలో జరిగిన అవకతవకలపై వీడీసీ సభ్యులు గురువారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు ఫిర్యాదు చేశారు. సిరికొండ సర్పంచ్ అవినీతిని ప్రోత్సహిస్తు బిల్లులు చేస్తున్న పంచాయతీరాజ్ ఏఈపై విచారణ చేపట్టాలని కోరారు. త్వరలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని వారు తెలిపారు. వీడీసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాలరక్షభవన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



నిజామాబాద్‌నాగారం: జిల్లాలోని బాలరక్షభవన్‌లో ఏళ్ల తరబడిగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఆకుల లలిత, మహిళా కమిషన్ సభ్యులు సూదం లక్ష్మిలకు వారు గురువారం వినతిపత్రం సమర్పించారు. కోఆర్డినేటర్ విజయలక్ష్మీ, ఉద్యోగులు చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

ఆశా సిబ్బందికి పారితోషకాలు పెంచాలి



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం తరహాలో కేంద్ర ప్రభుత్వం కూడా ఆశా వర్కర్లకు పారితోషకాలు పెంచాలని బీఆర్టీయూ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మీ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. భాను గంగమణి, సుజాత, లక్ష్మీ భాగ్య స్వప్న పాల్గొన్నారు. అలాగే ఆశావర్కర్లకు కనీస వేతనాలు పెంచాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి సుదర్శనంకు పలువురు వర్కర్లు వినతిపత్రం అందజేశారు.

ఆరె కటికలకు ప్రాధాన్యత కల్పించాలి



ఖలీల్‌వాడి: ఆరె కటిక కులానికి రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యత కల్పించాలని, అలాగే ఎస్సీ జాబితాలో కలపడానికి పార్లమెంట్‌లో మాట్లాడాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ రెడ్డిని గురువారం ఆరె కటిక సంఘం జాతీయ నాయకుడు శేషిందర్ రావు కోరారు. ఈమేరకు ఆయన వినతిపత్రం అందజేశారు.

ఘనంగా తీజ్ ఉత్సవాలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి), ఆర్యనగర్‌లో గురువారం బంజారాలు తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పెళ్లి కాని యువతులు గోధుమ బుట్టలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం బోర్గాం చౌరస్తా వద్దగల వాగులో నిమజ్జనం చేశారు. ఆర్యనగర్ బంజారా కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని కళాశాలపై చర్యలు తీసుకోండి



నిజామాబాద్‌అర్బన్: నిబంధనలు పాటించని డిచ్‌పల్లిలోని ఎస్పీఆర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కళాశాలలో కనీస సౌకర్యాలు, టీచింగ్ సిబ్బంది లేరన్నారు. వెంటనే కళాశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. సమాఖ్య సభ్యులు అంజలి, కుశాల్, దినేష్ పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'కి దరఖాస్తుల వెల్లువ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తహసీల్దార్ కార్యాలయానికి తరలివచ్చి, గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తులు అందజేశారు. బుధవారం 150 మంది, గురువారం 720 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు.

994 దరఖాస్తులు..

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలంలో గృహలక్ష్మి పథకానికి 994 దరఖాస్తులు వచ్చాయని రూరల్ తహసీల్దార్ అనురోధ్ తెలిపారు. దరఖాస్తులు బుధ, గురువారాలలో స్వీకరించామన్నారు. అత్యధిక దరఖాస్తులు మల్కాపూర్ తండా నుంచి 244, గుండారం 115, మల్లారం నుంచి 101 దరఖాస్తులు వచ్చాయన్నారు.వీటిని ఈ నెల 20లోపు పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు.

ఎల్లమ్మకుంటలో కమ్యూనిటీ పోలీస్ మీటింగ్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని ఎల్లమ్మకుంట గ్రామంలో గురువారం కమ్యూనిటీ పోలీస్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై రాము మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్నాయని, ఎలాంటి అల్లర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో 8 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. వారం రోజుల్లో ఏర్పాటు చేస్తామని గ్రామస్తులు హామీనిచ్చారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి, కమలాపూర్, కొత్తపేట్, రాంపూర్, మల్లాపూర్ గ్రామాల్లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ కాటిపల్లి నగేష్‌రెడ్డి గురువారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ పథకాలపై నగేష్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు శ్రీనివాస్, యాదగిరి, గంగారెడ్డి, పోశెట్టి, నర్సయ్య, రాజన్న, సాయికుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన ఎంపీపీ



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ తహసీల్దార్ అనురోధ్‌ను గురువారం ఎంపీపీ బానోత్ అనూష ప్రేమ్‌నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి అయ్యేలా ఆదేశాలు జారీ చేయాలని, రైతుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ కోరారు. నాయకులు గోపాల్ తదితరులు ఉన్నారు.

కష్టానికి చిరునామా గిరిజనులు


తీజ్ పండుగలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

సిరికొండ: గిరిజనులు ఎంతో కష్టపడి వ్యవసాయం చేస్తారని, కష్టానికి చిరునామాగా గిరిజనులు ఉన్నారని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వర్దన్‌తండా, గోప్యనాయక్‌తండాల్లో గురువారం నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గిరిజన మహిళలతో కలిసి ఆయన నృత్యాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ.200కోట్లు వేచ్చిస్తే పూర్తయ్యే మంచిప్ప ప్రాజెక్టు ప్యాకేజీని కమీషన్ల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8వేల కోట్లకు పెంచారన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్, డీసీసీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు భూపతిరెడ్డి, అరికెల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని హొన్నాజీపేట్ గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ధర్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను సన్మానించారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు


పోతూ్నర్‌లో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

సిరికొండ: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి తెలిపారు. మండలంలోని పోతూ్నర్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్‌లో భాగంగా ఆయన గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పథకాల గురించి వివరించారు. నాయకులు రవి, నరేష్, ఎర్రన్న, నర్సారెడ్డి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ధర్పల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని దుబ్బాక, రేకులపల్లి, రేకులపల్లి తండాలో గురువారం ఆయన పర్యటించారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎజెండాను వివరించారు. నాయకులు ముప్ప గంగారెడ్డి, ఆర్మూర్ బాలరాజ్, అశోక్, గంగారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


పడకల్‌లో మాట్లాడుతున్న అరికెల నర్సారెడ్డి

జక్రాన్‌పల్లి: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని పడకల్‌లో గురువారం ఆయన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే ఏకకాలంలో రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. నాయకులు అబ్బగోని రవిగౌడ్, బోండ్ల శ్రీధర్, దేవతి అనంత్, తంబాకుల గంగారెడ్డి, సుధీర్,తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ సిటీ: నగరంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రోటరీ ఇంటరాక్ట్ క్లబ్ (2023–24) నూతనంగా ఏర్పడింది. విద్యార్థులతో ఇంటరాక్ట్ క్లబ్ ఆఫ్ బ్లూమింగ్ బడ్స్ పాఠశాల కార్యవర్గం ఎన్నుకున్నారు. రోటరీ ఇన్‌చార్జి అధ్యక్షుడు జితేంద్ర మాలని, మాజీ అధ్యక్షుడు దర్శన్ సింగ్ సాహ్నీ, నూతన ఇంటరాక్ట్ అధ్యక్షురాలు గుంజన్, కార్యదర్శి శివ కుమార్, కార్యవర్గ సభ్యులతో ప్రమాణం చేయించారు.

టీచర్ల సమస్యలు పరిష్కరించండి



నిజామాబాద్‌అర్బన్: టీచర్ల సమస్యలను పరిష్కరించాలని తపస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం పాత కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం తపస్ జిల్లా అధ్యక్షుడు బద్రినాథ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీని వేసి, మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడేషన్ చేయాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయినుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ధర్నాకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మి నర్సయ్య మద్దతు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,900	వెండి (కిలో)	74,700
22 క్యారెట్స్	56,147		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	70	100	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	50	70
జీరకాయ	40	60	దోసకాయ	10	20
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	80	100	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 భోళాశంకర్(తెలుగు)- 10.20,1.20 4.20,7.20,10.20
స్క్రీన్-2 గద్దర్-2(హిందీ)-10.00,1.10,7.20 ఓఎంజీ-2(హిందీ)-4.20 10.30
స్క్రీన్-3 జైలర్(తెలుగు)- 10.05,1.15,4.25 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 గద్దర్-2(హిందీ) -11.15 భోళాశంకర్(తెలుగు)-2.50, 6.10, 9.30
స్క్రీన్-2 జైలర్(తెలుగు)-11.45,3.10,6.35 10.00
స్క్రీన్-3 గద్దర్-2(హిందీ)-12.15,6.45, 10.20 బ్రో(తెలుగు)-3.50
స్క్రీన్-4 ఓఎంజీ-2(హిందీ)-11.55 , 6.50, 10.10 రాఖీ ఔర్ రాణీకి ప్రేమ్ కహానీ(హిందీ)-3.15

దేవి బ్రో (తెలుగు)
నటరాజ్ భోళా శంకర్(తెలుగు)
లలితామహల్ భోళా శంకర్(తెలుగు)
విజయ్ జైలర్(తెలుగు)

ఘనంగా జస్టిస్ పుంజాల శివశంకర్ జయంతి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం భారత సామాజిక న్యాయశిఖరం జస్టిస్ పుంజాల శివశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

రైతు శిక్షణకు గుండారం రైతులు

నిజామాబాద్‌సిటీ: తిరుపతిలోని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతు వసతి గృహంలో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన రైతు శిక్షణ కార్యక్రమంలో గుండారం గ్రామ రైతులు పాల్గొన్నారు. జై కిసాన్ నవరత్న కంపెనీవారి ఆధ్వర్యంలో వ్యవసాయంలో మెలకువలు, పంట దిగుబడిపై అవగాహనక కల్పించారు.